# సూర్యవంశ మహాసమావేశం




రచయిత: షెరీ

తదుపరి వంతు

అంగారకుడిది.....




ఆ పేరును పిలవగానే అన్నీ ఎర్రగా మారిపోయాయి మరియు 'కొత్త ప్రపంచానికి కథానాయకుడు' అంటూ బృందగానం మొదలయింది. అంగారకుడి ప్రవేశాన్ని సూచిస్తూ పాడుతున్న ఆ బృందం, దాని మద్దతుదారులు. ఈ ప్రశంసల మధ్య తన మగసిరితో అంగారకుడు ఘనంగా ప్రవేశించాడు. తన శరీరంపై అడ్డంగా ఒక బ్యానర్ ఉంది దానిపై 'సూపర్ గ్రహము' అని రాసి ఉంది, ఈ ఆడంబరానికి అదనంగా తెల్లని బూట్లు మరియు టోపీ ధరించాడు, ఇవి యువ ప్పాసన్లకు తెగ నచ్చాయి. గ్రహాలలో కథానాయకుడు, జీవం కలిగి ఉండే గ్రహాలలో తరువాత సింహాసనం అధిష్టించేది ఇదే. దానికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నట్లు కనిపించింది.

# అధ్యాయం: 3

# లాటరీ

గ్రహాల మధ్య లాటరీ గురించి చర్చ వచ్చింది. లాటరీ మరొక 100 సంవత్సరాలకు జరగవలసి ఉంది, కానీ ఇతర గ్రహాలు అది ముందుగానే జరగాలని కోరుతున్నారు. భూమి వేగంగా నాశనం అవుతున్నదని, మిగిలిన వంద సంవత్సరాలు ఎటువంటి సానుకూల ప్రభావం చూపించవు అని వాటి అభిప్రాయం. ఇప్పటికే నాశనమవుతున్న భూమి కొరకు సూర్యుడు తన శక్తిని వృధా చేయకూడదని, ఈ సమావేశంలోనే లాటరీని నిర్వహించి, ఆ శక్తిని మరొక గ్రహం పై కొత్త జీవం కొరకు ఉపయోగించాలని అభిప్రాయపడ్డాయి. ఇకపై ఆరోగ్యకరమైన భూమిని నిలుపుకోడానికి ఉపయోగపడని సూర్యుని శక్తిని ఉపయోగించుకోవడానికి, ఇంకా భూమికి వీలు కల్పిస్తున్నందుకు కొందరు సూర్యుని పక్షపాతాన్ని దూషించారు. తన సొంత జీవితం కూడా శాశ్వతం కాదని, తన శక్తి వనరులు నశించేలోగా ప్రతి ఇతర గ్రహానికి అవకాశం ఇవ్వాలని సూర్యునికి కూడా తెలుసు. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని, ప్రతి స్పాసన్, ఈ సమావేశంలోనే లాటరీని నిర్వహించగలిగేలా, గ్రహాల రాజ్యాంగాన్ని సవరించాలని అభిప్రాయపడ్డాయి. నాశనం అవుతున్న గ్రహం కొరకు శక్తిని వృధా చేయకుండా, లాటరీలను ముందుగానే నిర్వహించడానికి, సవరణలు చేసిన ఇతర గ్రహ వ్యవస్థల ఉదాహరణలను అవి చూపాయి. లాటరీని ముందుగా నిర్వహించకపోతే, న్యాయాన్ని వెతుకుతూ, ఇతర వ్యవస్థలకు మారాలని కూడా కొన్ని గ్రహాలు ప్రణాళికలు వేస్తున్నాయని కూడా తెలిసింది.కొందరు లాటరీ వ్యవస్థను కూడా అనుమానించారు; వారి వాదన ఏమిటంటే, ఏకపక్ష లాటరీ వ్యవస్థ కారణంగా, జీవాన్ని నిలుపుకోవడానికి ఒక్క అవకాశం కూడా రాకుండానే, ఎదురుచూసీ చూసీ ప్లూటో మరణించింది. కానీ లాటరీ వ్యవస్థ వెనుక ఉన్న ప్రధాన శక్తి సూర్యుడు, వ్యవస్థ యొక్క అధ్యక్షుడుగా తన గౌరవంపై ప్రభావం పడకుండా అది కొనసాగాలని కోరుతున్నాడు. సూర్యుడి నిర్ణయం, విమర్శించేవారందరినీ శాంతింపజేసి తద్వారా వ్యవస్థ, అలాగే వారసత్వము కొనసాగేలా చూసే అవకాశం ఉంది అని అందరూ ఆశిస్తున్నారు.

# అధ్యాయం: 8
## సీతాకోకచిలుక నివాళి




భూమికి సీతాకోకచిలుక చేసిన నివాళితో సమావేశం ముగిసింది, అది ఈ క్రింది పంక్తులను చెప్పింది."భూమి అత్యున్నతంగా ఉన్నప్పుడూ దానిపై నివసించడం గొప్ప అనుభూతి. ఆ సమయంలో మేము ఇద్దరమూ వర్ణశోభితంగా, ఉత్సాహంగా మరియు చైతన్యవంతంగా ఉండేవాళ్ళము. విశ్వంలో అది ఒక అద్భుతమైన ప్రదేశము. నాకు ఆశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు. తన అందాలనూ మరియు అమాయకత్వాన్ని నేను ఎప్పుడూ మరచిపోలేను.

ప్రారంభంలో భూమి ఒక స్వచ్ఛమైన ప్రదేశము, గాలి తాజాగా ఉండేది, జీవితం ఆహ్లాదకరంగా ఉండేది. అబ్బా! జీవంతో తొణికిసలాడే ఆ దృశ్యాన్ని చూసి తీరవలసిందే. పర్వతాలు ఆకుపచ్చగా, నీరు స్వచ్ఛంగా,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Suryavamsa+Mahasamavesam**

* * *